



శతఘ్ని న్యూస్

SRI TV

జనగళమే మా గళం

శుక్రవారం, 10 జూన్ 2022




# సంక్షోభంలో వరి సాగు_ _ _.సాగలేమంటున్న కోనసీమ

★వేలాది ఎకరాల్లో పంట విరామం ప్రకటించిన అన్నదాతలు
★వరదలు, మురుగు నీరే ప్రధాన సమస్య
★పెరిగిన ఖర్చులు, గిట్టుబాటు కాని ధరలూ కారణమే




శతఘ్ని న్యూస్: కోనసీమ అనగానే పుష్కలంగా నీరు, ఏటా మూడు పంటలు పండించే సారవంతమైన భూములే గుర్తుకు వస్తాయి. కానీ అదే కోనసీమలో వరి సాగు సంక్షోభంలో పడింది. ఖర్చులు పెరిగి పోవడం, కూలీల కొరతకు తోడు కోనసీమలో వరద ముంపు సమస్య ప్రధాన అవరోధంగా మారింది. దీంతో ఖరీఫ్ లో వరి సాగుకు విరామం ఇవ్వాలని ఇప్పటికే వేలాది మంది రైతులు తీర్మానం చేశారు. దేశానికే అన్నం పెట్టి అన్నపూర్ణగా ఖ్యాతి గడించిన కోనసీమలో పంట పొలాలు ఈ ఏడాది బీడు భూములుగా దర్శనం ఇవ్వనుండటం బాధాకరం.

★ తహశీల్దార్లకు రైతు పరిరక్షణ సమితి మొర
కోనసీమ జిల్లాలోని అల్లవరం, ఐ.పోలవరం, ముమ్మిడివరం, ఉప్పలగుప్తం మండలాల్లోని దాదాపు 24000 ఎకరాల్లో రైతులు ఖరీఫ్ వరి సాగుకు ఇప్పటికే విరామం ప్రకటించారు. ఈ ఖరీఫ్ లో వరి సాగు చేయడం లేదని కోనసీమ రైతు పరిరక్షణ సమితి ఆయా మండలాల్లోని తహశీల్దార్లకు వినతి పత్రాలు అందచేసింది. కోనసీమలో మురుగునీటి కాలువలు శుభ్రం చేసి, ముంపు సమస్యకు పరిష్కారం చూపాలని ఎన్నో ఏళ్లుగా కోరుతున్నా తమ గోడు పట్టించుకోలేదని రైతులు ఆవేదన వెలిబుచ్చుతున్నారు. ఖరీఫ్ లో వచ్చే వరదలకు తోడు మురుగునీటి కాలవల నుంచి ఎగదన్నే మురుగుతో పంట సక్రమంగా పండటం లేదు. అరకొరగా వచ్చిన దిగుబడులకు కూడా నాణ్యత లేదని అతి తక్కువ ధరకు అడుగుతున్నారని రైతులు అధికారులకు తెలియజేశారు. ప్రభుత్వానికి అమ్మిన ధాన్యానికి 6 నెలలకు కూడా డబ్బు ఇవ్వకుండా వేధిస్తున్నారని కూడా కోనసీమ రైతులు తహశీల్దార్లకు తెలిపారు. సాగు ఖర్చులు పెరిగి పోవడం, కూలీల సమస్య రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నా వీటికి అదనంగా కోనసీమలో వరద ముంపు ప్రధాన సమస్యగా మారడంతో ఖరీఫ్ లో వరి సాగుకు విరామం ప్రకటించారు.

★ వరి సాగు ఎక్కడా గిట్టుబాటు కావడం లేదు
కేవలం కోనసీమలోనే కాదు రాష్ట్రంలో ఏ ప్రాంతంలోనూ వరి సాగు గిట్టుబాటు కావడం లేదు. పెరిగిన ఎరువుల ధరలు, డీజిల్ ధరలు, కూలీ ఖర్చులతో ఎకరా వరి సాగుకు రూ.40,000 వరకు ఖర్చవుతోంది. సగటున 30 బస్తాల దిగుబడి వచ్చినా రూ.36,000 వచ్చే అవకాశం ఉంది.అంటే పంట సక్రమంగా ఇంటికి చేరినా ఎకరా వరి సాగులో రూ.4,000 నష్టం వస్తోంది. అదే కౌలు రైతు అయితే ఎకరాకు 25 బస్తాల కౌలు ఇవ్వాల్సి ఉంటుంది. అంటే మొదటి పంట ఎకరాకు 30 బస్తాల సగటు దిగుబడి వచ్చినా అందులో 25 బస్తాలు కౌలుకే పోతాయి. కాబట్టి మొదటి పంటలో కౌలు రైతులు భారీ నష్టాలను చవిచూడాల్సి వస్తోంది. రెండో పంటపైనే ఆశలు పెంచుకోవాల్సి వస్తోంది. కోనసీమలో 90 శాతం మంది కౌలు రైతులే. అందుకే వారికి సాగు ఏ మాత్రం గిట్టుబాటు కావడం లేదు. దీంతో ఖరీఫ్ లో వరి సాగుకు రైతులు ఏ మాత్రం ఆసక్తి చూపడం లేదు.

★ ఖరీఫ్ లో వరద ....రబీలో నీటి ఎద్దడి
కోనసీమలో ఖరీఫ్ లో వరద నీరు ప్రధాన సమస్య. నెలల తరబడి వరద నీరు పొలాల్లో నిలిచిపోవడం వల్ల ఖరీఫ్ వరి పంట దెబ్బతింటోంది. ఇక రబీలో సాగునీటి సమస్య వేధిస్తోంది. గోదావరిలో జులై నుంచి డిసెంబరు వరకు వరద ఎక్కువగా ఉంటుంది. ఆ తరవాత నీటి ప్రవాహాలు ఒక్కసారిగా తగ్గిపోవడంతో, కాలువలకు నీటి సరఫరా తగ్గిస్తున్నారు. దీంతో రబీ వరి సాగు చేసే రైతులు కాలువల్లో అడుగున ఉన్న నీటిని పొలాలకు పారించడానికి డీజిల్ ఇంజన్లు పెట్టుకోవాల్సి వస్తోంది. దీని వల్ల ఎకరాకు రూ.6,000 ఖర్చు అదనంగా అవుతోంది. ఖరీఫ్ వరి సాగును వరదలు ముంచెత్తుతుంటే, రబీలో నీటి కొరత కారణంగా వరి సాగు చేయడం ఇబ్బందిగా మారింది.

★ మద్దతు ధరల మాయాజాలం
కేంద్ర ప్రభుత్వం ఏటా మద్దతు ధరలు ప్రకటిస్తుంది. కేంద్రం ప్రకటించిన మద్దతు ధర కన్నా తక్కువ ధరలుంటే ప్రభుత్వమే ఆ పంటలు కొనుగోలు చేస్తుంది. కేంద్రం ప్రకటించిన ధర కన్నా మార్కెట్లో ఎక్కువ ధర లభిస్తే రైతులు వ్యాపారులకు సరకు అమ్ముకోవచ్చు. ఒకవేళ ధరలు ఆశాజనకంగా లేకుంటే గిట్టుబాటు ధరకు ప్రభుత్వానికి పంటలు అమ్ముకోవచ్చు. వరి పంటకు 75 కేజీల బస్తాకు రూ.1455 మద్దతు ధర దక్కాలి. కానీ రూ.1100 నుంచి రూ.1200 మించి రావడం లేదు. తేమ ఎక్కువగా ఉందని, నాణ్యత లేదంటూ గిట్టుబాటు ధరల్లో కోతలు వేస్తున్నారు. దీనికితోడు ధాన్యం అమ్మిన తరవాత ఆ డబ్బు కోసం 3 నెలల నుంచి – 6 నెలలు ఆగాల్సి వస్తోంది. దీంతో సాగు కోసం రైతులు తెచ్చిన అప్పులకు వడ్డీలు పెరిగిపోతున్నాయి. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకు వచ్చిన ఉపాధి హామీ పథకం ప్రవేశపెట్టిన తరవాత కూలీ రేట్లు విపరీతంగా పెరగడంతోపాటు, వ్యవసాయ పనులకు కూలీలు రావడం లేదు. దీంతో రైతులు సకాలంలో వరి నాట్లు పూర్తి చేయలేకపోతున్నారు. కోనసీమలో వరినాట్లు వేయడానికి బీహార్, నేపాల్ నుంచి కూలీలను తెచ్చుకోవాల్సి వస్తోందంటే పరిస్థితి ఎంత దారుణంగా తయారైందో అర్థం చేసుకోవచ్చు. అందుకే ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ పనులకు కూడా వర్తింపజేయాలనే డిమాండ్ వస్తోంది. అయితే దీనిపై కేంద్ర ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు.

★ సాగర్ ఆయకట్టులోనూ ఇదే పరిస్థితి
పంటల విరామం కోనసీమకే పరిమితం అయిందనుకుంటే పొరపాటే. వరి సాగు చేసే చాలా ప్రాంతాల్లో ఇలాంటి పరిస్థితి నెలకొంది. నాగార్జునసాగర్ ఆయకట్టు కింద వరి పొలాలను సాగు చేసేందుకు ఎవరూ ముందుకు రావడంలేదు. గతంలో సాగర్ ఆయకట్టులో ఎకరాకు 12 బస్తాల కౌలు ఇచ్చి సాగు చేసేవారు. నేడు వరి పొలాల సాగుకు ఎవరూ ముందుకు రాకపోవడంతో వేలాది ఎకరాల భూమి బీడు వారిపోతోంది. ఎకరాకు కనీసం 4 బస్తాల కౌలు ఇచ్చి సాగు చేసుకోవాలని కోరినా ఎవరూ ముందుకు రావడం లేదని పల్నాడు జిల్లా చాగల్లుకు చెందిన రైతులు వాపోయారు. కోనసీమలో రైతులు మూకుమ్మడిగా ఖరీఫ్ పంటల విరామం ప్రకటించడం దేశ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

★ పరిష్కార మార్గాలివే....
చిత్తశుద్ధి ఉంటే పరిష్కారం లభిస్తుంది. కోనసీమ రైతుల ముంపు సమస్యను కాలువలు రిపేరు చేయడం ద్వారా పరిష్కరించవచ్చు. అలాగే మద్దతు ధరను ఏటా అరకొరగా వందా యాభై కాకుండా, రైతుకు కొంత మిగులు ఉండేలా పెంచితే వరి సాగుకు మొగ్గు చూపుతారు. కేంద్రం క్రమంగా ఎరువుల రాయితీ భారం తగ్గించుకుంటూ, ఎరువుల ధరలు పెంచుకుంటూ పోతోంది. ఎరువుల ధరలు రెట్టింపు చేసిన కేంద్రం, మద్దతు ధర మాత్రం కేవలం క్వింటా ధాన్యానికి రూ.100 పెంచి చేతులు దులిపేసుకుంది. యంత్రాలను రాయితీ ధరలపై సరఫరా చేసి కూలీల సమస్యకు చెక్ పెట్టాలి. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలి. మద్దతు ధరలో కోతలు లేకుండా, సరకు అమ్మిన మూడు రోజుల్లోనే రైతు ఖాతాలో నగదు జమ చేయాలి. మాది రైతు సంక్షేమ ప్రభుత్వం అని చెప్పుకుంటూ కేవలం ప్రకటనలకే పరిమితం అయితే పంటల విరామం రాష్ట్రం మొత్తం విస్తరించే ప్రమాదం ఉందనడంలో ఎలాంటి సందేహం లేదు.

SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

శుక్రవారం, 10 జూన్ 2022




## క్రియాశిలక సభ్యత్వాల కిట్లు పంపిణి కార్యక్రమ పనులను పర్యవేక్షించిన పంతం నానాజి

శతఘ్ని న్యూస్: కాకినాడ రూరల్: జనసేన పార్టీ అధ్యక్షులు కే పవన్ కళ్యాణ్, పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ ఆదేశాల మేరకు జూన్ నెలలో 10,11,12 తేదీలలో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టే క్రియాశిలక సభ్యత్వం నమోదు చేయించిన వాలంటీర్స్ కి మండలాల్లో సన్మాన ప్రక్రియలో భాగంగా నేడు కాకినాడలో కాకినాడ రూరల్ నియోజకవర్గానికి చెందిన క్రియాశిలక సభ్యత్వాల కిట్లు పంపిణి సన్నాహాలని జనసేన పార్టీ పీఏసీ సభ్యులు, కాకినాడ రూరల్ ఇంచార్జ్ పంతం నానాజి దగ్గరుండి పర్యవేక్షించడం జరిగింది.





## యండమూరు గ్రామ రైతులకు భరోసా ఇచ్చిన పంతం నానాజీ

శతఘ్ని న్యూస్: కాకినాడ రూరల్: కరప మండలంలో పర్యటిస్తున్న జనసేన పార్టీ పీఏసీ సభ్యులు, కాకినాడ రూరల్ ఇంచార్జ్ పంతం నానాజీ గారిని యండమూరు గ్రామంలో స్థానిక రైతులు కలిసి.. వారు పడుతున్న ఇబ్బందులు లిఖిత పూర్వకంగా తెలియచేసి, మా బాధ అధికారులకు తెలియపరచండి అని కోరారు.. నీరు సరిగా రాకపోవడం వలన పంట పూర్తిగా దెబ్బతిని నష్టపోయమని వారి బాధను తెలియచేసారు. వారి సమస్యలను విని పై అధికారులతో మాట్లాడతామని ఈ సందర్భంగా పంతం నానాజీ రైతులకు భరోసా ఇవ్వడం జరిగింది.

## చదువులో బీహార్ కన్నా వెనుకబడిన ఏపీ: జనసేన




★సిబిఐ దత్తపుత్రుడు ఏ వన్ జగన్ అయితే, రాష్ట్రంలో వైసిపి బ్రోకర్గా సజ్జల..
★కనీసం పదో తరగతి పరీక్షలు కూడా పెట్టడం చేతకాని ఈ రాష్ట్ర ప్రభుత్వం..
★జనసేన పార్టీ ప్రతి విమర్శనాస్త్రాలు..
★మా పవన్ కు విద్యార్థి అభిమానులు ఉన్నారు.. కానీ మీ జగన్ కు దొంగలు, గుండాలు, రౌడీలే ఫ్యాన్స్..

శతఘ్ని న్యూస్: తిరుపతి: వైసిపి మూడేళ్ల పాలనలో చదువు సంక నాకి పోయిందని దేశంలోనే తక్కువ విద్య శాతం ఉన్న బీహార్ రాష్ట్రం కన్నా ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషన్ లో దిగజారి పోయిందని.. దీనికి కారణం పాలక ప్రభుత్వం అని మంత్రి బొత్స సత్యనారాయణను ఉద్దేశించి జనసేన పార్టీ తిరుపతి అసెంబ్లీ ఇన్చార్జి కిరణ్ రాయల్ ఆరోపించారు.

స్థానిక ప్రెస్ క్లబ్ లో గురువారం జనసేన నేతలు పట్టణ అధ్యక్షులు రాజారెడ్డి, రాజేష్ యాదవ్, హేమ కుమార్, బాబు సింగేరి, మునస్వామి, కృష్ణ, మనోజ్ కుమార్, జీవన్ రాయల్ లతో కలిసి కిరణ్ మాట్లాడుతూ.. సిబిఐ దత్తపుత్రుడు జగన్ రెడ్డి ఏ వన్ అయితే స్టేట్లో బోకర్ పనులు చేస్తూ.. సజ్జల బ్రోకర్ పేరును సార్ధకం చేశారని విమర్శించారు. సజ్జల రాత్రి డీల్ చేస్తారని.. డే లో సీఎం సిగ్నేచర్ తో కోట్ల వ్యాపారంతో మోసం చేస్తూ.. బాధితుల ఉసురు పోసుకుంటున్నారని.. దీనికి సంబంధించిన సాక్ష్యాధారాలు తమవద్ద ఉన్నాయని తెలిపారు.




అన్ని డిపార్ట్మెంట్లలో పదవులకు, ఉద్యోగాలు కొనసాగింపు లాంటి డీల్స్ తాను తెలంగాణ, ఏపీ ల హైవే రహదారిలో చేయలేదని సజ్జల కాణిపాక వినాయకుని సన్నిధిలో ప్రమాణం చేయగలడా అని సవాల్ విసిరారు.

ప్రమాణం చేస్తే బాధితులు రోడ్డుపైకి వస్తారని.. లేనిపక్షంలో బాధితులు ఇచ్చిన కోట్ల రూపాయలు తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేస్తారు. బిజెపి జాతీయ నేత నడ్డా వైసీపీని భారీగా విమర్శిస్తే నోరుమెదపని ఫ్యాన్ పార్టీ నేతలు.. జనసేన, ప్రతిపక్షాలు ప్రశ్నిస్తే ఎందుకు ఫైర్ అవుతారని ప్రశ్నించారు. బీజేపీ అంటే భయమా లేక ప్రతిపక్షాల అంటే చులకనా అంటూ చురకలు వేశారు.


SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

శుక్రవారం, 10 జూన్ 2022




## సీబీఐ దత్త పుత్రుడు ఏ వన్ జగన్.. బి 1 బ్రోకర్ సజ్జల: కిరణ్ రాయల్

శతఘ్ని న్యూస్: ఎపి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి సజ్జల బ్రోకరిజంలో చక్రం తిప్పుతున్నారు వేల కోట్ల ఆస్తి పరుల్లో టాప్ టెన్ లో సజ్జల ఉన్నారు..
డబ్బు పెడితే చాలు రెడ్ లైట్ ఏరియాకు కూడా పరిమిషన్ ఇస్తారు సజ్జల..
మంత్రి పదవి కోసం చిత్తూరు జిల్లా వ్యక్తికి మంత్రి పదవి మైనరిటికి ఇస్తాను అని ఎంత కాజేసారో సజ్జల చేప్పాలి..
ఎస్వీ యూనివర్సిటీలో 62 నుండి 65 ఏళ్ళ వరకు కాల పరిమితి పెంచేలా కొత్త జీవో ఇస్తారు..
దీనిపై మరో మూడు రోజుల్లో కొత్త జీవో విడుదల చేస్తారు సజ్జల..
ఈ కొత్త జిఓకు 15 నుండి 20 కోట్లు వరకు సెటిల్ మెంట్ జరిగింది..
ఓ ఎంపీ ద్వారా ఓ మహిళకు టీటీడీ బోర్డు మెబర్ పదవి ఇస్తాను జూన్ ,జులై నెలలో 5 కోట్లు డీల్ కుదిర్చిన వ్యక్తి సజ్జల..
ఆమె ఎవరు అనేది త్వరలో మీడియా ముందుకు తెస్తాం..
రాష్ట్రంలో జరిగే ప్రతి అవినితిలో సజ్జల హస్తం ఉంటుంది...
పదవ తరగతి ఫలితాల్లో దేశంలో బీహార్ కంటే చివరి స్థానంలో ఎపి ఉంది..
రాష్ట్రంలో ఒకటి ,రెండు మార్కుల తేడాతో 2 లక్షల మంది విద్యార్థులను ఫైల్ చేసిన ఘనత వైసిపి ప్రభుత్వంది..
కనిసం పదవ తరగతి పరీక్షలు పెట్టను చేతకాని వ్యక్తి బొత్సనా లేక బొచ్చు మంత్రినా నాకైతే అర్థం కాలేదు..
బిజెపి నాయకుల గురించి మాట్లాడే దమ్ము ఒక్క వైసిపి నాయకుడుకు లేదు..




## విద్యా వ్యవస్థ గాడి తప్పే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహారిస్తుంది: రెడ్డి అప్పలనాయుడు

శతఘ్ని న్యూస్: ఏలూరు: రాష్ట్రంలో ప్రతి ఏటా నాడు–నేడు కార్యక్రమం అట్టహాసంగా జరిపించి 10వ తరగతి విద్యార్థుల భవిష్యతో రాజకీయం చేస్తున్నారని ప.గో జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి, ఏలూరు నియోజకవర్గ ఇంచార్జి రెడ్డి అప్పలనాయుడు మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దాదాపు 2లక్షల 60వేల మంది విద్యార్థులను ఫెయిల్ చేసిన ఈ ఘనత మీకే చెందింది.. గత 30 ఏళ్లలో 10వ తరగతి పాస్ గ్రాఫ్ పడిపోవడం ఇదే తొలిసారి అని అప్పలనాయుడు ప్రభుత్వం పై విమర్శలు చేసారు. అమ్మవడి పథకానికి డబ్బులు లేక ఇలా విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నారు అని వ్యాఖ్యానించారు.
10వ తరగతి పరీక్ష పత్రం లీక్ అయిందని తెగ హడావుడి చేశారు..నిజంగా ప్రశ్నాపత్రం లీక్ అయి ఉంటే వందకి 100% విద్యార్థులు పాస్ అవ్వాలి కదా రెండు లక్షల అరవై వేలు ఎలా ఫెయిల్ అయ్యారని ప్రశ్నించారు. ప్రతి విద్యార్థికి పది మార్కులు వేసి పాస్ చేయాలని జనసేన పార్టీ నియోజకవర్గ కన్వీనర్ డిమాండ్ చేశారు.







## శిథిలావస్థలో ఉన్న పాఠశాలల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి: ఇంటిపల్లి ఆనందరాజు

శతఘ్ని న్యూస్: రాజోలు నియోజవర్గం, రాజోలు మండలం సర్వ సభ సమావేశంలో గురువారం చింతలపల్లి మెయిన్ రోడ్డులో శిధిలావస్థలో ఉన్న పాఠశాల కోసం మరియు రాజోలు మండలంలో మెయిన్ రోడ్డు పక్కన ఉన్న అన్ని పాఠశాలల వద్ద పిల్లలకు ప్రమాదం జరగకుండా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని.. అలాగే చింతలపల్లి కుమ్మరి వీధిలో అతి ప్రమాదంగా ఉన్న ఎలక్ట్రికల్ ఇనుప స్తంభాల తీసివేసి.. సిమెంటు స్తంభాలతో విద్యుత్ ఏర్పాటు చేయాలని జనసేన పార్టీ వైస్ ఎంపీపీ కోరడం జరిగింది.





# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శుక్రవారం, 10 జూన్ 2022








## క్రియాశీలక సభ్యత్వం కిట్లు పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి: గర్భాన



శతఘ్ని న్యూస్: పాలకొండ నియోజకవర్గంలో జనసేన క్రియాశీలక సభ్యత్వం కిట్లు జూన్ 12వ తేదీ ఆదివారం శ్రీ శ్రీనివాస కళ్యాణ మండపంలో ఉదయం 10 గంటలకు క్రియాశీలక సభ్యత్వం కిట్లు పంపిణీ కార్యక్రమం జరగబడునని పాలకొండ నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు గర్భాన సత్తిబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న ప్రతి జన సైనికుడు ఆ రోజు కార్యక్రమానికి హాజరై వారి యొక్క సభ్యత్వం కిట్టు తీసుకోవాలి అని అన్నారు. ఆదివారం నియోజకవర్గ జనసైనికులు అందరూ ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని గర్భాన సత్తిబాబు కోరారు.

## జనసేన పార్టీ ముదినేపల్లి మండల కమిటీ నియామకం

★జనసేన మండల శాఖా నూతన కార్యవర్గం నియామకం



శతఘ్ని న్యూస్: ముదినేపల్లి: జనసేన పార్టీ ముదినేపల్లి మండల కమిటీలో బుధవారం జనసేన మండల శాఖ నూతన కార్యవర్గం నియామకం జిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షుడుగా వీరంకి వెంకటేశ్వర రావు (వెంకయ్య)ను కొనసాగించగా.. ఉప-అధ్యక్షులుగా వర్రే హనుమాన్ ప్రసాద్, ఎర్రంశెట్టి శివ ప్రసాద్, ప్రధాన కార్యదర్శులుగా భూపాల నాని, దాసరి నగవీరంగానేయులు, చింతా మురళి కృష్ణ, అబ్బిశెట్టి నగేష్ బాబుతో పాటు మరో 6 కార్యదర్శులు, 9 మంది సంయుక్త కార్యదర్శులుగా బండ్రెడ్డి రామకృష్ణ నియమించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి వేల్పురి నానాజీ మాట్లాడుతూ.. ముదినేపల్లి మండల జనసేన పార్టీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు, సంయుక్త కార్యదర్శులు గా ఎంపికైన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ.. ఇప్పటినుండి మండల కమిటీలో ఉన్న ప్రతి ఒక్కరు.. చాలా బాధ్యతగా పార్టీని ముందుకు తీసుకు వెళ్ళాలి అని కోరారు.




## మలికిపురం ప్రజల దాహార్తికి జనసేన వాటర్ ట్యాంకర్

శతఘ్ని న్యూస్: కోనసీమ జిల్లా, రాజోలు వేసవి కాలంలో నీటి ఎద్దడికి ప్రజలు ఇబ్బంది పడుతుండడంతో జనసేన పార్టీ చిరుపవన్ సేవాసమితి ఆద్వర్యంలో ప్రతిరోజు ప్రజలకు మంచినీళ్ళు అందేవిధంగా వాటర్ ట్యాంకర్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ వాటర్ ట్యాంక్ ద్వారా గురువారం మలికిపురం గ్రామం, ఆదర్శనగర్ లో(కాలేజ్ వెనుక) నీరు అందక ఇబ్బందిపడుతున్నవారికి కేశనపల్లికి చెందిన అడబాల శ్రీఆంజనేయులు & సన్స్ వారి (ట్రాక్టర్ డిజల్ )ఖర్చులతో మలికిపురం జనసైనికుల ద్వారా త్రాగునీరు అందించడం జరిగిందని జనసేన నాయకులు నామన నాగభూషణం తెలియచేయడం జరిగింది.




## చిలకపాలెం గ్రామ ఉపాధి కూలీలతో కరిమజ్జి మల్లీశ్వారావు భేటి

శతఘ్ని న్యూస్: ★పవనన్న ప్రజాబాట 62వరోజు

శ్రీకాకుళం జిల్లా, ఎచ్చెర్ల నియోజకవర్గం, రణస్థలం మండలం, పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు జనసేన పార్టీ నాయకులు, సోసైటి బ్యాంకు మాజీ చైర్మన్ కరిమజ్జి మల్లీశ్వారావు, జనసేన పార్టీ యంపీటిసి అభ్యర్థి పోట్నూరు లక్ష్మునాయుడు గురువారం ఉదయం చిలకపాలెం గ్రామ చెరువులో పర్యటించి.. చెరువులో ఉన్న ఉపాధి కూలీలను ప్రతి ఒక్కరినీ కలవడం జరిగింది.

జనసేన పార్టీ మేనిఫెస్టో గురించి ప్రతి మహిళకు,యువతకు,పెద్దలకు, తెలియజేస్తూ.. పవనన్న ప్రజాబాట ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించి 62 రోజులు పూర్తి చేసుకున్న పవనన్న ప్రజాబాట సుదీర్ఘంగా ప్రజలు దగ్గరకు వెళ్ళి పలు కుటుంబాలను పలకరిస్తూ ముందుకు సాగడం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధి కూలీలతో కరిమజ్జి మల్లీశ్వారావు మాట్లాడుతూ.. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పవన్ కళ్యాణ్ చేపట్టిన రైతు భరోసా యాత్రలో బాగంగా 3000 మంది చనిపోయిన కౌలు రైతుల కుటుంబాలను నేరుగా పరామర్శించి.. ఒక్కో కుటుంబానికి లక్ష రూపాయలు విరాళం అందిస్తున్న.. గొప్ప మనసున్న నాయకుడని.. అలాంటి నాయకుడిని కాపాడు కోవాల్సిన అవసరం ఉందని ఆయన తెలియజేశారు. అలాగే వివిధ విషయాలు గురించి వివరించి వాళ్లకు అవగాహన కల్పించారు. కళ్యాణ్ గారు ముఖ్యమంత్రి కావాలని అన్నారు. అలాగే వృద్ధులతో మాట్లాడుతూ.. సామాన్య ప్రజలకు న్యాయం జరగాలంటే.. పవన్ కళ్యాణ్ గారు ముఖ్యమంత్రి కావాలని అన్నారు. జనసేన ప్రభుత్వం వస్తే సంవత్సరానికి 5గ్యాస్ సిలిండర్లు ఉచితంగా పేదలకు ఇవ్వబడుతుందని.. ప్రతి పేద ప్రజలకు ఇల్లు కట్టుకోవడానికి తెల్లరేషన్ కార్డు కలిగినవారికి ఇసుక ఉచితంగా ఇవ్వబడుతుందని.. అలాగే తెల్లరేషన్ కార్డుదారులకు రేషన్ బదులు 2500/-నుండి3500/-వరకు ఎకౌంటులో నగదు జమ చేయబడుతుందని తెలియజేశారు. తాము ప్రారంభించిన పవనన్న ప్రజాబాటకు ప్రజలనుండి అపూర్వ స్పందన లభిస్తోందన్నారు. గత ఎన్నికల సందర్భంగా ఒక్క ఛాన్స్ జగన్ కి ఇద్దాం అని ఓటేసిన వారెవరూ ఈసారి వైసిపి కి ఓటు వేసేందుకు సిద్ధంగా లేరన్నారు. మా పవన్ కళ్యాణ్ గారిని ముఖ్యమంత్రి గెలిపించికోవాలని ప్రజలు చెప్పారు ఈకార్యక్రమంలో చిలకపాలేం గ్రామ,ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# శతఘ్ని న్యూస్

SRI TV

జనగళమే మా గళం

శుక్రవారం, 10 జూన్ 2022





## శ్రీ లక్ష్మీ గణపతి పట్టాభిరామ స్వామి నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవ ఆహ్వానము

★నాదెండ్ల మనోహర్ గారికి, కొణిదెల నాగబాబు గారికి మరియు షేక్ రియాజ్ గారికి స్వాగతం.. సుస్వాగతం

★మొట్టమొదటిసారిగా పొన్నలూరు మండలంలో అడుగుపెడుతున్న అతిరథమహారథులు అందరికీ స్వాగతం.. సుస్వాగతం

★మేడా రమేష్ నాయుడు గారి ఆధ్వర్యంలో కార్యక్రమాల నిర్వహణ

★జనసేన నాయకుల సమక్షంలో.. పొన్నలూరు మండలం జనసేన పార్టీ అధ్యక్షులు కనపర్తి మనోజ్ కుమార్ పుట్టినరోజు వేడుకల నిర్వహణ

శతఘ్ని న్యూస్: ప్రకాశం జిల్లా, కొండేపి నియోజకవర్గం, పొన్నలూరు మండలంలో.. లింగోరిగుంట గ్రామంలో "శ్రీ లక్ష్మీ గణపతి పట్టాభిరామ స్వామి నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవం" కార్యక్రమం జనసేన పార్టీ ప్రకాశం జిల్లా కార్యదర్శి మరియు కొండేపి నియోజకవర్గం నాయకులు మేడా రమేష్ నాయుడు గారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా 10-06-2022న అనగా శుక్రవారం రోజున నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ గారు, మరియు రాష్ట్ర నాయకులు పీఏసీ సభ్యులు కొణిదెల నాగబాబుగారు మరియు ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ గారు రావడం జరుగుతుంది. అదే రోజున పొన్నలూరు మండలం అధ్యక్షులు కనపర్తి మనోజ్ కుమార్ గారి పుట్టినరోజు వేడుకలు కూడా నిర్వహించడం జరుగుతుంది. కాబట్టి ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని ఘన విజయం చేయాలని కోరుకుంటున్నాము.




## పదవ తరగతి ఫలితాలతో విద్యా వ్యవస్థలో రాష్ట్ర ప్రభుత్వ పని తీరు అందరికీ తెలిసిపోయింది -దారం అనిత




శతఘ్ని న్యూస్: ఇప్పుడు విద్యాశాఖలో పురపాలక పాఠశాలల విలీనానికి ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తోంది. పాఠశాలలతో పాటు ఆస్తుల బదిలీకి సంబంధించి పురపాలక కౌన్సిల్ సమావేశాల్లో తీర్మానాలు చేయాలని ప్రభుత్వం నిర్దేశించింది. దీనివల్ల ఎప్పుడో దాతలిచ్చిన పురపాలక పాఠశాలల ఆస్తుల పరిరక్షణ అన్నది అనుమానమే.రాష్ట్రవ్యాప్తంగా 59 పురపాలక, నగరపాలక సంస్థల ఆధ్వర్యంలో 2వేల 115 పురపాలక పాఠశాలు ఉన్నాయి. వీటిలో నాలుగున్నర లక్షల మంది చదువుతున్నారు. పురపాలక పాఠశాలు అంటేనే నిరుపేద, మధ్యతరగతి విద్యార్థులకు భరోసా అందించే విద్యాకేంద్రాలు.ప్రస్తుతం విద్యాశాఖ పరిధిలో ప్రాథమిక పాఠశాలలను ఉన్నత పాఠశాలల్లో విలీనం చేస్తున్నారు. ఇప్పుడు మున్సిపల్ పాఠశాలలు కూడా విద్యాశాఖ పరిధిలోకి వస్తే వీటిని కూడా కుదించే అవకాశాలున్నాయి. అదే జరిగితే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పిల్లలకు పురపాలక, నగరపాలక సంస్థల పరిధిలో చదువు దూరమయ్యే ప్రమాదముంది. దీని వెనుక మంచి ఉద్దేశ్యం కనపడడం లేదు, కాబట్టి వెనక పడిన వర్గాలు చదివే పురపాలక పాఠశాలల విలిననాన్ని విరమించుకోవాలని అని జనసేన పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాను.




## విద్యుత్ సమస్యలపై సానుకూలంగా స్పందించిన ఏఈ రమేశ్ కు కృతజ్ఞతలు

శతఘ్ని న్యూస్: అన్నమయ్యజిల్లా, టి.సుండుపల్లి మండలంలోని గ్రామీణ ప్రాంతాల పర్యటనలో భాగంగా.. వివిధ ప్రాంతాల్లో పర్యటించినప్పుడు రైతులు విద్యుత్తు కు సంబంధించిన పనిముట్లు మరియు ప్రజలు పడుతున్న బాధలు.. విద్యుత్ చార్జీల భాదుడు.. పన్నుల రూపంలో ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి జనసేన నాయకులు రామశ్రీనివాసులు సుండుపల్లి 'ఏఈ' దృష్టికి తీసుకెళ్లి.. పరిష్కరించాలని కోరగా.. ఈ సమస్యలపై ఏఈ రమేశ్ సానుకూలంగా స్పందించారు.. ఈ సందర్భంగా జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ తరపున (ఏఈ) రమేశ్ గారికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.



## క్యాన్సర్ తో బాధపడుతున్న సత్తిబాబుకు జనసేన సాయం



శతఘ్ని న్యూస్: అనకాపల్లి జిల్లా, పాయకరావుపేట నియోజకవర్గం, కోటవురట్ల మండలం, బాపిరాజు కొత్తపల్లి గ్రామంలో క్యాన్సర్ తో బాధపడుతున్న వేములపూడి సత్తిబాబుకు జనసేన ఆధ్వర్యంలో 25 కేజీలు బియ్యం, పండ్లు మరియు 1000రూ.ల ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటపూరం గ్రామ అధ్యక్షుడు గొల్లు బాలరాజు, గ్రామ ప్రధాన కార్యదర్శి రావాడ స్వామి, అశోక్ రెడ్డి , గెడ్డం రాజు, బీ శివాజీ, కొడవటిపూడి శీను, బాపిరాజు, కొత్తపల్లి జనసైనికులు పాల్గొనడం జరిగింది.

## రోడ్డును బాగు పరచండి మహాప్రభో ??? : భైరవ ప్రసాద్

శతఘ్ని న్యూస్: కదిరి నియోజకవర్గంలోని ఎన్ పి కుంట మండలం నందు కదిరి-రాయచోటి రోడ్డు నుంచి వంకమద్ది మీదుగా పెద్ద రాంపల్లి వరకు దాదాపు ఆరు కిలోమీటర్ల రోడ్డు గత 2019 సంవత్సరంలో రోడ్డు శాంక్షన్ అయింది. ఆ రోడ్డుపై గత సంవత్సరము కిందట కంకర పరిచి ఎటువంటి పనులు చేయకుండా అలాగే వదిలేశారు. దీనితో నాలుగైదు గ్రామాల ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అక్కడి ప్రజలు మోటార్ సైకిల్ పై గాని, ఆటోలలో గాని పోవడానికి కూడా చాలా ఇబ్బంది కరం. ఎవరికైనా ఏదైనా ఆరోగ్యపరంగా ఇబ్బంది తలెత్తితే వారి బాధలు వర్ణనాతీతం. ఇదే మండల ఎంపీపీది కూడా అదే ఊరు. ఆయన కూడా అదే రోడ్డు పై మా ఎదురుగానే నానా తంటాలు పడుతువెళ్ళాడు. కాబట్టి ఎమ్మెల్యే గారు ఒక్కసారి ఆ గ్రామాల్లోకి వెళ్లి మీరు ఎంపిక చేసుకున్న వారికి మీకు డబ్బులు వచ్చిందా అని అడగకుండా, గ్రామాల్లో ప్రజలందరికీ మీకు రోడ్లు బాగున్నాయా, తాగునీరు వస్తోందా, కాలువలు, గిట్టుబాటు ధరలు అని అడిగితే చెప్తారు. ఎమ్మెల్యే గారు ఒక్కసారి ఆ రోడ్డుపై వెళ్లి, రోడ్డు పరిశీలించి చూసి రోడ్డు పనిని పూర్తి చేయాలని జనసేన పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం అన్నారు. ఇలాగే రోడ్డు వదిలేస్తే అక్కడి ప్రజలే మీకు బుద్ధి చెబుతారని జనసేన పార్టీ ఇంచార్జ్ భైరవప్రసాద్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల కన్వీనర్ మేకలచెరువు చౌదరి, జిల్లా కార్యక్రమాల కమిటీ సభ్యులు కుట్టాల లక్ష్మణ్, భాస్కర్, చక్రధర్ పాల్గొన్నారు.

